

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 144 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 20 అక్టోబర్ 2024 | వెల : 4/-




# దొంగ నాటకాలు ఆపండి

## గులాబీ నేతలకు వార్నింగ్

- తమ ప్రభుత్వ పాలనలో పేదలకు అన్యాయం జరిగే ప్రసక్తే లేదు
- గత పదేళ్ల ప్రభుత్వ పాలనలో పేదలకు అసలైన అన్యాయం జరిగింది
- అందుకే రాష్ట్ర ప్రజల మన్ననలు పొంది తాము అధికారం చేపట్టాం
- గాంధీ కుటుంబం ఉంటేనే దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుంది
- మహిళలకు రిజర్వేషన్ లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ
- 89మత సామరస్యానికి ప్రతీక హైదరాబాద్ అని రాజీవ్ నమ్మారు
- పదవులను త్యాగం చేసిన ఘనత గాంధీ కుటుంబానికి దక్కుతుంది
- మాజీ మంత్రి గీతారెడ్డికి సద్భావనా అవార్డు రావడం సంతోషంగా ఉంది
- రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో రేవంత్

హైదరాబాద్

హైదరాబాద్ లోని చార్మినార్ వద్ద శనివారం రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ దినం సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అలాగే సద్భావన అవార్డుకు ఎంపికైన గీతారెడ్డిని కూడా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ పాలనలో పేదలకు అన్యాయం జరిగే ప్రసక్తే లేదన్నారు. గత పదేళ్ల ప్రభుత్వ పాలనలో పేదలకు అసలైన అన్యాయం జరిగిందని, అందుకే రాష్ట్ర ప్రజల మన్ననలు పొంది తాము అధికారం చేపట్టామన్నారు. గాంధీ కుటుంబం ఉంటేనే దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని, మహిళలకు రిజర్వేషన్ లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతమన్నారు.ఇక బీఆర్ఎస్ పై ఈ సంధర్భంగా రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శలు గుప్పించారు. నిన్న కేటీఆర్, హరీష్ రావులు చేసిన వ్యాఖ్యలపై సీఎం మాట్లాడుతూ..

- మిగతా3లో



# జీవో 29 వెనుక భారీ కుట్ర

- బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్
- "నన్ను అరెస్ట్ చేసే దమ్ము తెలంగాణలో ఎవడికి ఉంది.
- నన్ను అరెస్ట్ చేయలేదు.. అడ్డుకున్నారు
- నిరుద్యోగుల ఆందోళనపై బీఆర్ఎస్ కుట్ర చేసింది
- గ్రూప్-1 అభ్యర్థులు చేస్తున్న ర్యాలీలో చొరబడి గొడవలు సృష్టించాలని బీఆర్ఎస్ నేతలు చూశారు
- నిరుద్యోగులకు కేంద్రమంత్రి బండి సంజయ్ బిజెపి శ్రేణులు మద్దతు
- విద్యార్థులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట
- బండి సంజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్

జీవో 29 వెనుక భారీ కుట్ర దాగి ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. గ్రూప్-1 పరీక్ష రద్దు చేయాలని ఎవరూ కోరలేదని చెప్పారు. రీషెడ్యూల్ చేయాలని మాత్రమే అభ్యర్థులు కోరుతున్నారని అన్నారు. విద్యార్థుల మీద పెట్టిన కేసులను రేవంత్ ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని కోరారు. లేకపోతె తాను మళ్లీ అశోక్ నగర్ వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇవాళ(శనివారం) బీజేపీ కేంద్ర

- మిగతా3లో



# రష్యాకు ప్రధాని మోడీ

- ఈనెల 22, 23 తేదీల్లో కజాన్ వేదికగా 16వ బ్రిక్స్ సమ్మిట్
- ఈ సందర్భంగా మోదీని స్వయంగా పుతిన్ ఆహ్వానించినట్లు తెలుస్తోంది
- రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు మోదీ ఆ దేశానికి కదలనున్నారు
- ఇక గడిచిన నాలుగు నెలల్లో ప్రధాని నరేంద్ర మోదీ రష్యాకు వెళ్లడం ఇది రెండోసారి

# పేదల జీవితాలంటే తమాషాగా ఉందా!

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- రాత్రికి రాత్రి బుల్డోజర్లతో ఇండ్లు కూల్చానుకోవడం ఏమాత్రం సరికాదు
- ప్రాణాలకు తెగించైనా పేదల ఇండ్ల కూల్చివేతలను మేం అడ్డుకుంటాం
- పేద ప్రజలను ఈ ప్రాంతం నుంచి వేరుచేస్తామంటే ఊరుకునేది లేదు
- పేదవాడి ఇల్లు కూల్చి ఆ స్థలంలో సుందరీకరణ చేస్తామనుకుంటే బిజెపి సహించదు
- బాధిత ప్రజల పక్షాన మేం నిలబడుతాం



హైదరాబాద్

మూసీ సుందరీకరణ పేరుతో ప్రజల ఇండ్లకు మార్కింగ్ చేస్తూ ఇండ్లు కూల్చివేస్తామంటూ రేవంత్ ప్రభుత్వం ప్రకటిస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. శనివారం అయన మూసి పరివాహక ప్రాంతంలో పర్యటించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో అనేక సంవత్సరాలుగా మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసముంటున్న పేదప్రజలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తామంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ముందు పేదల ఇండ్లు కూల్చకుండా మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించాలి. పేదవాడి ఇల్లు కూల్చి

- మిగతా3లో



# ప్రకృతిని కాపాడటం ప్రతి పౌరుడి కర్తవ్యం

- సీజేఐ చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు..
- వాతావరణ మార్పులు అందరిపై ప్రభావం చూపుతున్నాయి
- సీజేఐ జస్టిస్ చంద్రచూడ్
- ట్రెడిషనల్ ట్రీస్ ఆఫ్ ఇండియా' పుస్తకాన్ని ఆవిష్కరించిన సీజేఐ
- పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వంతో ప్రజలు కలిసి పని చేయాలని వ్యాఖ్య

# జనవరిలో రైతు భరోసా

- ఇంతకాలం ఎప్పుడెప్పుడా.. అని ఎదురుచూస్తున్న 'రైతు భరోసా'పై కీలక ప్రకటన
- రూ.2 లక్షల లోపు రుణమాఫీ కాని వారు 4 లక్షల మంది ఉన్నారు
- వారికి కొన్ని సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ మొత్తం జమకాలేదు
- ప్రతీ ఏడాది రెండు విడుదలుగా అందించింది



హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం రైతులకు మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఇంతకాలం ఎప్పుడెప్పుడా.. అని ఎదురుచూస్తున్న 'రైతు భరోసా'పై కీలక ప్రకటన చేసింది. అతి త్వరలోనే రైతు భరోసా అందిస్తామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటించారు. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం కనిసితుంది. తాజాగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీని ఈ నెలలోపు పూర్తి చేస్తామని అన్నారు. రూ.2 లక్షల లోపు రుణమాఫీ కాని వారు 4 లక్షల మంది ఉన్నారని, వారికి కొన్ని సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ మొత్తం జమకాలేదని అన్నారు. ఈ సమస్యలను పూర్తి చేసిన తరువాత రూ.2 లక్షల పైన ఉన్న వారికి రుణమాఫీని విడతల వారీగా చేస్తామని అన్నారు. అయితే రైతు భరోసా ఎప్పుడు ఇచ్చే అవకాశం ఉందంటే? తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో 'రైతు బంధు' పథకాన్ని తీసుకొచ్చింది.వ్యవసాయ రైతులకు పెట్టుబడి సాయం కింద పంట వేసుకునే ప్రారంభంలోనే అందించాలని

- మిగతా3లో

# గత పాలకుల వల్లే మురికి కూపంలా మూసీ

- నల్లగొండకు సైతం మొన్నటివరకూ మురికి నీళ్లు వెళ్లేవి
- కేసీఆర్ చేసిన పనుల వల్ల ఇప్పుడు స్వచ్ఛమైన నీళ్లు వెళ్తాయి
- 2014లో కేసీఆర్ సీఎం అయ్యేదాకా ఎవరు సీఎంగా ఉన్నారో, ఏ పార్టీ అధికారంలో ఉందో ప్రజలకు తెలుసు
- ఆ తరువాత ఇప్పుడు ఏ పార్టీ అధికారంలో ఉందో మీకు తెలుసు.

హైదరాబాద్

గత ఐదారు దశాబ్దాలుగా మురికి నీళ్లు వచ్చేవని, కేసీఆర్ హయాంలో ఎస్టీపీలు కట్టిన తరువాత నీళ్లు శుభ్రంగా వస్తున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. జీహెచ్ఎంసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీఆర్ఎస్ నేతలతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాగోల్ లోనిన శనివారం ఉదయం పరిశీలించారు. నల్లగొండకు సైతం మొన్నటివరకూ మురికి నీళ్లు వెళ్లేవి, కేసీఆర్ చేసిన పనుల వల్ల ఇప్పుడు స్వచ్ఛమైన నీళ్లు

- మిగతా3లో



# దొంగ నాటకాలు ఆపండి

-మొదటిపేజీ తరువాయి

మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం మొత్తం దోపిడీ చరిత్రకు ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. తాము హైదరాబాద్ నగర వాసులకు భవిష్యత్ లో ఇబ్బందులు తలెత్తకూడదని, చెరువులలో ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు హైడ్రాను ప్రవేశపెట్టామన్నారు. హైడ్రాను చూసి భయపడేవారు ఎవరో కాదు ఆక్రమణలకు పాల్పడిన వారేనన్నారు. కుంటలలో, నాలాలలో గృహాలు కట్టుకుంటే వరదలు వచ్చిన సమయంలో ఇబ్బందులు పడేది కూడా ప్రజలేనని గమనించాలన్నారు.రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ ను దెబ్బతీసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు సీఎం రేవంత్ అన్నారు. అలాగే కేటీఆర్, హరీష్ రావులు తమ ఫామ్ హౌస్ లు కాపాడుకోవడానికి, పేదలను ముందు ఉంచుతున్నానన్నారు. మూసీ భాదితులకు తాము ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నా కూడా బీఆర్ఎస్ నేతలు సహించలేక పోతున్నారన్నారు. అన్నీ లంగా మాటలు.. దొంగ నాటకాలు చేస్తూ బుల్డోజర్ లకు అడ్డంగా తగులుతామని చెబుతున్నారని, కానీ నేను కూడా అవసరం లేదు.. మా సీనియర్ నాయకుడు హనుమంతరావు చాలన్నారు. హరీష్ రావు చెప్పులు మోసే రకమని, తన ఇంటి ముందు చేతులు కట్టుకొని నిలబడ్డ రోజులు మరచిపోయావా అంటూ హరీష్ రావును ఉద్దేశించి ప్రసంగించారు. మూసీ పునరుజ్జీవం కోసం తాము తాపత్రయ పడుతుంటే.. అడ్డుకొనేందుకు బీఆర్ఎస్ విశ్వ ప్రయత్నం చేస్తుందన్నారు. అజీజ్ నగర్ లో హరీష్ రావు, జన్వాడ లో కేటీఆర్ ఫామ్ హౌస్ లు ఆక్రమణలకు పాల్పడి నిర్మించారని, వాటిపై నిజనిర్ధారణ కమిటీ వేస్తామన్నారు.పేదప్రజల పక్షపాతిగా తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ప్రతి హామీని



నెరవేరుస్తుందన్నారు. ఇటీవల ఎన్నో పథకాలు ప్రవేశపెట్టామని, నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించామన్నారు. అంతేకాకుండా.. రాష్ట్రంలో విద్యాభివృద్ధికై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, యూనివర్శిటీలు నిర్మిస్తున్నామన్నారు. తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పాలన సాగిస్తున్నామని, పేదల పక్షాన తానెప్పుడూ ఉంటానని సీఎం రేవంత్ అన్నారు.

**మత సామరస్యానికి ప్రతీక హైదరాబాద్ అని రాజీవ్ నమ్మారు**

మత సామరస్యానికి ప్రతీక హైదరాబాద్ అని రాజీవ్ నమ్మారన్నారు.గాంధీ కుటుంబం నిర్ణయంతోనే పేదలకు న్యాయం జరిగిందని, ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ ప్రధాని పదవి త్యాగం చేశారన్నారు. దేశం కోసం ఆస్తులు, సంపదను గాంధీ కుటుంబం త్యాగం చేసిందని, పదవులను త్యాగం చేసిన ఘనత గాంధీ కుటుంబానికి దక్కుతుందని, పదవులను గొప్ప వ్యక్తులకు ఇచ్చిన ఘనత సోనియాగాంధీ, రాహుల్ గాంధీకే దక్కుతుందన్నారు. 1990లో భారత్ సద్భావనా యాత్రను దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ ప్రారంభించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మాజీ మంత్రి గీతారెడ్డికి సద్భావనా అవార్డును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రదానం చేశారు. చార్మినార్ వద్ద జరిగిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. గీతారెడ్డికి అవార్డు రావడం సంతోషంగా ఉందని, గీతారెడ్డికి అవార్డు ఇచ్చిన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. 2023లో జరిగిన ఎన్నికల్లో తాను పోటీ చేయలేనని గీతారెడ్డి చెప్పారని గుర్తు చేశారు. పేదల అభివృద్ధి కోసం గీతారెడ్డి పని చేశారని ప్రశంసించారు. నాలాలు, చెరువులను ఆక్రమించుకున్న వారే హైడ్రాను చూసి భయపడుతున్నారని, హైడ్రాను చూపి రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీయాలని కొంతమంది చూస్తున్నారని, గండిపేటలో పేదలు ఇళ్ల కట్టుకోలేదన్నారు. పేదలకు మేలు జరిగితే చూసి ఓర్వలేకపోతున్నారని, కొంత మంది నేతలు హైదరాబాద్ ప్రతిష్టను దెబ్బతియ్యాలని చూస్తున్నారని మండిపడ్డారు.రాహుల్‌గాంధీ కుటుంబం గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు లేదన్నారు. అజీజ్‌నగర్‌లో హరీష్‌రావుకు ఫాంహౌస్ లేదా? అని అడిగారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ది దోపిడి చరిత్ర అని, చెప్పులు లేకుండా తిరిగిన వారు ఇప్పుడు విమానాల్లో ఎలా తిరుగుతున్నారని రేవంత్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# జీవో 29 వెనుక భారీ కుట్ర

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... జీవో 29పై కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరి చెప్పాలని ప్రశ్నించారు. అభ్యర్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు రద్దు చేస్తారేమోనని అభ్యర్థులు భయపడుతున్నారని చెప్పారు. నిరుద్యోగుల ఆందోళనపై బీఆర్ఎస్ కుట్ర చేసిందని మండిపడ్డారు. గ్రూప్–1 అభ్యర్థులు చేస్తున్న ర్యాలీలో చొరబడి గొడవలు సృష్టించాలని బీఆర్ఎస్ నేతలు చూశారని విమర్శలు చేశారు. నిరుద్యోగుల ముసుగులో గొడవలు సృష్టించాలనుకున్నారని బండి సంజయ్ ధ్వజమెత్తారు.

**కేటీఆర్ మీ అయ్యా పరువు తీశావ్...**

“నన్ను అరెస్ట్ చేసే దమ్ము తెలంగాణలో ఎవడికి ఉంది. నన్ను అరెస్ట్ చేయలేదు.. అడ్డుకున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ మీ అయ్యా పరువు తీశావ్. నీదో బతుకు , నీ అహంకారం వల్లే నీ అయ్యకు ఈ గతి పట్టింది.నేను పేపర్ లీకేజి చేసినట్లు రుజువు చేయ్. నా సవాల్ స్వీకరించు కేటీఆర్. ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది . నీ బతుకు గురించి నాకు మొత్తం తెలుసు. అశోక్ నగర్ వస్తా అని ఎందుకు రాలేదు. డ్రగ్స్‌తో నీకు సంబంధం లేదని నిరుపించుకో. అయ్యా పేరు చెప్పి నేను రాజకీయాల్లోకి రాలేదు. మీదో బతుకు ఛీ. కాంగ్రెస్ , బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే. బీఆర్ఎస్ విధ్వంసానికి కుట్ర చేసింది. మేము చేసే ర్యాలీలో చొరబడి లేనిపోని కుట్రలు చేయాలనీ భావించారు” అని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

“విద్యార్థులు గో బ్యాక్ అని తరమడంతో బీఆర్ఎస్ నేతలు పారిపోయారు. చర్చలకు ఎవరు మమ్మల్ని పిలవలేదు. అక్కడ పోలీసులు అధికారులతో మాట్లాడారు అంతే. నిరుద్యోగుల పక్షాన అశోక్ నగర్ వెళ్లాం. జీవో నంబర్ 29 ద్వారా తెలంగాణ రిజర్వేషన్లను రద్దు చేసే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళనలో ఉన్నారు.కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను అందరికీ అందివ్వాలని భావిస్తోంది. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి వైఖరి ఏందో చెప్పాలి. గ్రూప్ –1 రద్దు చేయాలనీ ఎవరు కోరుకోవడం లేదు. గతంలో బీఆర్ఎస్ పేపర్ లీకులు , ఇతర ఇబ్బందులను సృష్టించింది. పరీక్షలు రద్దు కాదు రీషెడ్యూల్ చేయాలనీ అభ్యర్థులు కోరుకుంటున్నారు. గతంలో సెంట్రల్ లైబ్రరీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వచ్చి బీఆర్ఎస్‌ను తిట్టి హామీలు ఇచ్చి వెళ్లారు. అది నమ్మిన నిరుద్యోగులు మాకు వేయాల్సిన ఓట్లు కాంగ్రెస్‌కు వేశారు. సోనియా గాంధీ బలి దేవత కానున్నారు. పోలీసులు విద్యార్థులను వారి తల్లిదండ్రులను బూతులతో తిట్టడం సరికాదు” అని బండి సంజయ్ మండిపడ్డారు.

గ్రూప్స్ అభ్యర్థులు, బండి సంజయ్ పోలీసుల తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రిని అయిన తాను గ్రూప్స్ అభ్యర్థుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డికి వివరించేందుకు వెళ్తున్నానని, తనకు దారి ఇవ్వాలని కోరారు. మహిళల్ని కొట్టే అధికారం మీకెవరిచ్చారు, ఇలా కేంద్ర మంత్రిని మీ ఇష్టరీతిన అడ్డుకునే హక్కు ఎవరిచ్చారంటూ పోలీసులపై సంజయ్ మండిపడ్డారు. పోలీసులు గో బ్యాక్ అంటూ గ్రూప్స్ అభ్యర్థులు నినాదాలు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పోలీస్ వాహనం దిగి తెలుగు తల్లి ఫ్లైఓవర్ వద్ద రోడ్డుపై మళ్లీ బైఠాయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇకనైనా జీవో 29పై ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ తో కలిసి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, పార్టీ నేతలు రోడ్డుపైనే బైఠాయించారు. బండి సంజయ్ కి ఏం జరిగినా చూస్తూ ఊరుకునేది లేదని, వేలాది మంది నిరుద్యోగులు రక్షణగా నిలిచారు. ‘చలో సెక్రటేరియట్’ ర్యాలీ తీవ్ర ఉద్రిక్తత నడుమ కొనసాగుతోంది. నిరుద్యోగులకు ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయం చేయాల్సిందేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ పట్టుపట్టారు. తెలంగాణలో మూసీ ప్రాజెక్టు, మరోవైపు గ్రూప్ 1 వాయిదా అంశాలు హాట్ టాపిక్ అవుతున్నాయి. పార్టీల మధ్య చిచ్చు రాజేస్తున్నాయి. తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తయినా ఒక్కసారి కూడా గ్రూప్ 1 ఉద్యోగులు భర్తీ చేయలేదు. ఇదివరకే రెండు పర్యాయాలు గ్రూప్ 1 ప్రిలిమ్స్ నిర్వహించినా, రద్దు చేశారు. బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడిపోవడంతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ నిర్వహణ మరింత ఆలస్యమైంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రిలిమ్స్ నిర్వహించి ఫలితాలు విడుదల చేసింది. మెయిన్స్ షెడ్యూల్ విడుదల చేసినా, అభ్యర్థులు జీవో 29 రద్దు చేయాలని లేకపోతే తమకు రిజర్వేషన్లలో అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. అయితే దశాబ్దం గడిచినా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ జరగలేదేని ఇక ఆలస్యం చేసేది లేదని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఉద్యోగాల భర్తీని ఆపేది లేదని స్పష్టం చేశారు.

గులాబీ నేతలు అరెస్ట్..

ప్రభుత్వం మొండిపట్టు వీడాలి. గ్రూప్ 1 అభ్యర్థులపై పోలీసుల లాఠీచార్జ్ సరికాదు. కోర్టును కూడా ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోంది. హైకోర్టు తీర్పును గౌరవించాల్సిందేనని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దీంతో సచివాలయానికి ర్యాలీగా వెళ్తున్న బండి సంజయ్‌ని మళ్లీ లోయర్ ట్యాంక్ బండ్ వద్ద మళ్లీ పోలీసులు అడ్డుకుని, ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆయనను కారులో ఎక్కించుకుని పోలీసులు తీసుకెళ్లారు. దీంతో పోలీసుల వాహనాన్ని గ్రూప్–1 అభ్యర్థులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, గ్రూప్–1 అభ్యర్థుల మధ్య తోపులాట జరిగింది. గ్రూప్–1 అభ్యర్థులను పోలీసులు చెదరగొట్టారు.మరోవైపు తెలుగు తల్లి ఫ్లైఓవర్ దగ్గర బీఆర్ఎస్ నేతలను వరుసగా పోలీసులు అరెస్ట్ చేశారు. 29 జీవోను రద్దు చేసి తీరాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఏ పార్టీతో సంబంధం లేదు. ‘రాజకీయాలు కాదు, విద్యార్థుల భవిష్యత్ చూడాలని అన్నారు. విద్యార్థుల పక్షాన అన్ని పార్టీలు పోరాటం చేస్తాయన్నారు. ప్రభుత్వం విద్యార్థులతో వెంటనే చర్చించాలని’ శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఇందిరాపార్క్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. గ్రూప్–1 అభ్యర్థుల ఆందోళనలతో హైదరాబాద్ అట్టుడుకింది. అశోక్‌నగర్ టు లోయర్ ట్యాంక్‌బండ్ ర్యాలీలతో బీజేపీ, బీఆర్ఎస్ నేతలు హోరెత్తించారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌ని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. అనంతరం బీఆర్ఎస్ నేతలు శ్రీనివాస్‌గౌడ్, శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్‌లను కూడా అరెస్ట్ చేశారు. ఇక గ్రూప్ 1 అభ్యర్థుల మెరుపు ధర్నాతో లోయర్ ట్యాంక్‌బండ్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ దద్దరిల్లింది. గ్రూప్ వన్ అభ్యర్థులకు మద్దతుగా వెళ్లిన కేంద్రమంత్రి బండి సంజయ్‌ని.. బీఆర్ఎస్ నేతలు శ్రీనివాస్ గౌడ్, శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# జనవరిలో రైతు భరోసా

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఎకరానికి రూ.5 వేల చొప్పున అందించాలని నిర్ణయించి.. ప్రతీ ఏడాది రెండు విడుదలుగా అందించింది. అంటే ఎకరాకు ఏడాదికి రూ. 10వేలు అందించింది. అయితే గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు రైతు బంధును రూ. 10 వేల నుంచి రూ. 15 వేలకు పెంచుతామని ప్రకటించారు.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీఆర్ ఎస్ ప్రవేశపెట్టిన రైతుబంధును అలాగే అందించింది. ఈ పథకంను ప్రక్షాళన చేయాలని, సాగులేని భూములకు కూడా రైతు బంధు అందుతుందని, అనర్హులను ఏరివేసి అర్హులైన నిజమైన రైతులకు పెట్టుబడి సాయం అందిస్తామని పేర్కొన్నారు. అయితే ఇందు కోసం గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహించి రైతు అభిప్రాయాలు సేకరించారు. ఇంతలో రైతు రుణమాఫీ చేయడంతో రైతు బంధును చెల్లించలేదు. రైతులు, ప్రతిపక్షాల నుంచి రైతు భరోసా నిధులపై ఒత్తిడి పెరిగింది. ఈ తరుణంలో అతి త్వరలోనే రైతు భరోసా అందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. అయితే రైతు భరోసా పాత వారికే ఇస్తారా? లేదా 5 ఎకరాల్లోపు ఇస్తారా?అనే చర్చ సాగుతోంది. ఎందుకంటే గతంలో సాగులేని భూములకు కూడా రైతు బంధును పొందారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రక్షాళన చేసి అర్హులైన వారికి రైతు భరోసా అందిస్తామని అంటున్నారు.రైతు భరోసాను ఏడాదికి రూ. 15,000 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో సగం రూ.7,500 ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం వరికోతలు ప్రారంభం అయ్యాయి. జనవరిలో మళ్లీ పంట వేసేందుకు రైతులు సిద్ధం కానున్నారు. అయితే అప్పుడే రైతు భరోసా నిధులు వేసే అవకాశం ఉందని తెలుస్తోంది. వాస్తవానికి గత పెట్టుబడి సమయంలోనే రూ.7,500 ఇవ్వాల్సి ఉంది. అప్పుడు




రుణమాఫీ చేయడంతో ఆ తరువాత ఒకేసారి రూ.15వేలు అందిస్తారన్న ప్రచారం సాగింది. కానీ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటనతో రూ.7,500 చెల్లించే అవకాశం ఉంది.

## పేదల జీవితాలంటే తమాషాగా ఉందా!

-మొదటిపేజీ తరువాయి



ఆ స్థలంలో సుందరీకరణ చేస్తామనుకుంటే బిజెపి సహించదు. బాధిత ప్రజల పక్షాన మేం నిలబడుతామని అన్నారు. బస్తీల్లో డ్రైనేజీ వ్యవస్థను నిర్మించడం, ఆధునీకరించడం, రోడ్ల నిర్మాణం, ప్రజలకు ఆధార్, రేషన్ కార్డులు ఇప్పించడంతో పాటు అనేక మౌలిక సదుపాయాలు కల్పించేలా బిజెపి అండగా ఉంటున్నది. ఇక్కడి ప్రజలెవ్వరూ తమకు ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరలేదు. కాని, రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల కూల్చివేతలకు పాల్పడుతోంది. ఏండ్లకేండ్లు కాయాకష్టం చేసి ఇటుక, ఇటుక పేర్చి ఇండ్లు కట్టుకుంటే.. ఇప్పుడు ఆ పేదల ఇండ్లను కూల్చుతామనడం అన్యాయమని అన్నారు. రాత్రికి రాత్రి బుల్డోజర్లతో ఇండ్లు కూల్చానుకోవడం ఏమాత్రం సరికాదు. ప్రాణాలకు తెగించైనా పేదల ఇండ్ల కూల్చివేతలను మేం అడ్డుకుంటాం. పేద ప్రజలను ఈ ప్రాంతం నుంచి వేరుచేస్తామంటే ఊరుకునేది లేదు. గతంలో కేసీఆర్ మూసీనదిని కొబ్బరినీళ్లతో నింపుతామని ప్రకటించి, అడ్రస్ లేకుండా పోయిండు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ సుందరీకరణ పేరుతో ఇండ్లు కూల్చివేయాలని ప్రయత్నిస్తున్నడు. ప్రభుత్వమే వాటర్ వర్క్స్ డిపార్ట్ మెంట్, జీహెచ్ఎంసీ మొత్తం హైదరాబాద్ లో షామీర్ పేట, కుత్బుల్లాపూర్ నుంచి మొదలు డ్రైనేజీ వాటర్ ను మూసీలో కలుపుతున్నాయి. డ్రైనేజీ మళ్లింపు, డైవర్షన్ లేకుండా లక్షల కోట్లు ఖర్చుపెట్టినా మూసీ సుందరీకరణ సాధ్యం కాదు. ముందుగా ప్రభుత్వం డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి. పైపులైన్లు నిర్మించి, ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అన్నారు. మూసీకి రెండు వైపులా రిటైనింగ్ వాల్ ను నిర్మించి, ఆ తర్వాత మూసీ సుందరీకరణ చేయండి. పేదవాడి ఇండ్లు కూల్చాలనుకుంటే బాధిత ప్రజల పక్షాన బిజెపి నిలుస్తుంది. ముందు మాపై బుల్డోజర్లు తీసుకొచ్చి.. అప్పుడు పేదల ఇండ్ల కూల్చివేయండి. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితి ఎలా ఉంటుందో తెలుస్తుంది. పేదలకు అండగా బిజెపి ఉంటుంది. పోరాటానికి మనందరం సిద్ధం కావాలని అన్నారు.

## గత పాలకుల వల్లే మురికి కూపంలా మూసీ

-మొదటిపేజీ తరువాయి



వెళ్తాయని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా మూసీ మురికికూపంగా మారడానికి గత పాలకులే కారణమని ఆయన వ్యాఖ్యల్ని కేటీఆర్ సమర్థించారు. గత పాలకులు ఎవరో సైతం ప్రజలకు చెబుతూ సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రజలకు 4 విషయాలు తెలిపేందుకు ఇక్కడికి వచ్చా. భారతదేశంలోనే అతిపెద్ద సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నాగోల్ లో ఉంది. 320 ఎంఎన్‌డీ సివరేజ్ ప్లాంట్. న్యూఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్ కతా, బెంగళూరు సహా దేశంలోని ఏ నగరాలలోనూ ఇంత పెద్దది లేదు. పాతదాంట్లో 170 ఎంఎల్‌డీ సామర్థ్యం. రెండూ కలిపితే 500 ఎంఎల్‌డీ సామర్థ్యంతో సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఉంది. హైదరాబాద్ లో ఉండే ప్రతి నాలా, పైనుంచి అనంతగిరి నుంచి వచ్చే నీళ్లు అయినా గ్రావిటీ ద్వారా అంతా మూసీలోకి వస్తుంది. గత పాలకుల వల్లే మూసీ మురికికూపంగా మారిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. అది ముమ్మాటికీ నిజం. 2014లో కేసీఆర్ సీఎం అయ్యేదాకా ఎవరు సీఎంగా ఉన్నారో, ఏ పార్టీ అధికారంలో ఉందో ప్రజలకు తెలుసు. ఆ తరువాత ఇప్పుడు ఏ పార్టీ అధికారంలో ఉందో మీకు తెలుసు. దేశంలో అత్యంత కాలుష్య కోరల్లో ఉన్నది మూసీ నది అని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ 2015లో చెప్పింది. అంటే మూసీ నదిని మురికికూపం చేసింది అగ్రభాగం కాంగ్రెస్ పార్టీ, వారి ప్రభుత్వం చేగయా.. మిగతాది 17 వరకు పాలించిన టీడీపీ వాళ్లు కొంత భాగం చేశారు. తిలా పాపం తలా పిడికెడు అంటూ మూసీకి నష్టం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా నీటిని స్వచ్ఛంగా మార్చేందుకు సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి మేలు చేసిన ఘనత మాదే’ అని కేటీఆర్ అన్నారు.హైదరాబాద్ లో ప్రతిరోజూ 2 వేల ఓఒఅ (20 కోట్ల లీటర్లు) లీటర్ల మురికి నీరు తయారవుతోంది. ఒక్క ఎంఎల్‌డీ అంటే ఒక్క మిలియన్ లీటర్ పర్ డే. మిలియన్ అంటే పది లక్షలు. 320 ఎంఎల్‌డీ కెపాసిటీ అంటే 3 కోట్ల 20 లక్షల ఎంఎల్ డీ ఉత్పత్తి అవుతోంది. వంద శాతం సివరేజ్ చేస్తున్న ఏకైక నగరం హైదరాబాద్. మూసీకి పూర్వవైభవం తెస్తామని కేసీఆర్ అన్నారు. మా మేనిఫెస్టోలో కూడా మూసీ విషయం ప్రస్తావించాం. ఇంటిని కట్టాలంటే ఇసుక, రాయి, గుంపు మేస్త్రీ, కరెంట్ అన్ని విషయాలు చూసుకోవాలి. కేసీఆర్ ప్రకారం ముందు మురికి నీళ్లు శుభ్రంగా చేయాలన్నారు. అందుకోసం 3,866 కోట్లతో 1200 పైచిలుకు సామర్థ్యం కలిగిన ప్లాంట్లు కట్టాం. అంబర్ పేటలో 300 ఎంఎల్‌డీ, నాగోలులో 320 ఎంఎల్‌డీ, కూకట్ పల్లిలో 120 ఎంఎల్‌డీ, ఉప్పల్ లో రేవంత్ ప్రారంభించిన చోట, మల్కాజిగిరి, రాజేంద్రనగర్లో ఎస్‌టీపీలు పెట్టాం. కోకాపేటలలో 15 ఎంఎల్‌డీ ల ఎస్టీపీని సబితక్క, నేను ప్రారంభించాం. రేవంత్ కొత్తగా చేసిందేమీ లేదు. 2000 ఓఒఅ చేసేందుకు ఇదివరకే కేసీఆర్ ఆ ప్రాజెక్టులు పూర్తి చేశారు. బీఆర్ఎస్ చేసిన వాటిని సీఎం రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేస్తారు.

బ్రిడ్జిలు కట్టడం..

నీళ్లు శుద్ధి చేయడం తొలి పని. 57.5 కిలోమీటర్లు హైదరాబాద్ లో మూసీ పరివాహక ప్రాంతం ఉంది. ఈ పరిధిలో 84 మీటర్ల జారడుబండలాగ మూసీ ఉంది. మూసీని ఆపాలంటే చెక్ డ్యామ్ కట్టాలి. దాంతోనే బోటింగ్ వస్తుంది. కానీ మూసీకి అడ్డంగా 14 బ్రిడ్జిలు కట్టాలి. మూసారాం బాగ్ బ్రిడ్జిని శంకుస్థాపన చేశాం. అప్పటి నవాబు 1591లో హైదరాబాద్ మూసీకి దక్షిణం వైపు ఉంది. కానీ 1947 వరకు నయాపూల్, పురానాపూల్ లాంటివి మాత్రమే ఉన్నాయి. హైకోర్టు, సాలార్ జంగ్ మ్యూజియం లాంటివి అదే విధంగా ఉంటూ అంతా నిర్మించుకోవాలి. ఆధునికంగా, అభివృద్ధి చెందినట్లు ఉంటూ ఫ్రాన్స్, గ్రీస్ కు మేం పంపిన ఇంజినీర్లు అంతా పరిశీలించి వచ్చారు.

బ్రిడ్జిల కింద చెక్ డ్యాం కట్టాలి..

బ్రిడ్జిల కింద నీళ్లు నిల్వ ఉండేలా చెక్ డ్యాం కట్టాలి. దాంతోనే ఏదైనా ప్రమోజనం ఉంటుంది. నాలుగో విషయం.. పారిశ్రామిక కాలుష్యం అరికట్టాలి. కాళేశ్వరం ప్రాజెక్టుతో గజ్వేల్ కొండపోచమ్మ సాగర్ హైదరాబాద్ మీద కుండలాంటిది. కొండపోచమ్మ నీళ్లను మూసీలో, గండిపేటలో పోస్తే తీసుకొచ్చి పోస్తే నీళ్లు శుద్ధి అవుతాయని’ కేటీఆర్ అన్నారు.

## రాష్ట్ర మంత్రివర్గ సమావేశం 26వ తేదీకి వాయిదా



రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిపడింది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 23న జరగాల్సి ఉండగా.. 26వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. 26న సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. అయితే, కేబినెట్ మీటింగ్ వాయిదాపడడానికి కారణాలు తెలియరాలేదు. అయితే, కేబినెట్ మీటింగ్‌లో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలతో పాటు హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత కల్పించడం, రెవెన్యూ చట్టం, మూసీ బాధితుల అంశం, వరద నష్టం, రైతు భరోసా తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తున్నది. ఈ మేరకు వివరాలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

# గీత కార్మికులు రక్షణ కిట్లను ఉపయోగించుకోవాలి







**గీత కార్మికులకు అండగా ఉంటాం..**
**గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్ల పంపిణీ..**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 19** గీత కార్మికులు వృత్తి రీత్య అనేక ప్రమాదాలను చవి చూడాల్సి వస్తున్న నేపథ్యంలో కాటమయ్య రక్షణ కవచం ఎంతో ఉపయోగపడనుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు.శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 22 మంది గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ...కల్లు గీత కార్మికుల ప్రాణారక్షణకు అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే నిత్యం ఏదోక చోట గౌడ కార్మికులకు ప్రమాదాలు సంభావిస్తున్నాయి. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రాణాలు కాపాడుకోవడానికి గౌడన్నలకు రక్షణ కవచం ఉపయోగం పడుతుందన్నారు.గీత కార్మికుల రక్షణ కోసం మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మన కోసమే రూపొందించిన ఈ కిట్ ఒక్కటి రూ.10 వేల విలువగలదని, ప్రభుత్వం వారు లైసెన్స్ కలిగిన వారికి ఎక్సైజ్ వారి ఆధ్వర్యంలో తగిన శిక్షణ ఇచ్చి ఈ కిట్ల పంపిణి చేస్తుందని అన్నారు.వాటిని ఉపయోగిచుకొని గౌడ సోదరులు సురక్షితంగా వృత్తి పనులు చేసుకోవాలని సూచించారు.గీత కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఉందన్నారు.కుల వృత్తులు చేస్తున్న సమయంలో జారి పడిపోయి ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు రక్షణ కవచంగా నిలిచే కాటమయ్య రక్షణ కవచం కిట్లను అందిస్తున్నామని తెలిపారు. గౌడ కులస్తులకు ఇప్పటికే పెన్షన్ అందిస్తున్నామని, ప్రమాదాలు జరిగితే పరిహారం సైతం అందిస్తున్నామని వెల్లడించారు.అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ దేవేందర్ రావు,మాజీ కార్పొరేటర్, రాష్ట్ర గౌడ కులస్తుల ప్రతినిధి టి.ప్రేమ్ దాస్ గౌడ్,హరిచరణ్ గౌడ్,కృష్ణ గౌడ్,సుధాకర్ గౌడ్, ఎస్ఐ, కానిస్టేబుల్,గౌడ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు :**
**సర్కిల్ డిప్యూటీ కమిషనర్**
**కె.రవికుమార్**



**రాజేంద్రనగర్,అక్టోబర్19** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ తెలిపారు.శనివారం శాస్త్రిపురంలో అమోహ్,రామ్‌కీ పర్యవేక్షక బృందంతో కలిసి ఆకస్మికంగా పర్యటించి ఆయా ప్రాంతాల్లో రోడ్ల వెంబడి చెత్తకుప్పలు ఉండడం,కార్మికులు ప్రధాన రోడ్ల స్వీపింగ్ ప్రారంభిచక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసి,సంబంధిత అధికారులపై చర్యలు తీసుకున్నారు.గత రెండు రోజులుగా చెత్తను శుభ్రపరచకపోవడంతో ఎక్కడ చెత్త అక్కడే కుప్పలు కుప్పలుగా పడిఉంది.దీంతో డిసి కె.రవికుమార్ శానిటేషన్ సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.చిత్త సేకరణ శుభ్రపరచడంలో నిర్లక్ష్యం వహించినందుకు రామ్కి బృందానికి రూ.2500 వేలు జరిమానా విధించారు.ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని,చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని డిసి రవికుమార్ ఆదేశించారు.బస్తీలు ఎప్పటికప్పుడు శుభ్రపరచడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని డిసి కె.రవికుమార్ హెచ్చరించారు.తడిపొడి చెత్త పై అవగాహన కల్పించే బాధ్యత శానిటేషన్ సిబ్బందిపై ఉందన్నారు. ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణ జరగని ప్రాంతాల్లో ప్రజలు రోడ్ల మీద,కాల్వల్లో వ్యర్థాలు వేస్తున్నారని,ఆయా ఇన్స్పెక్టర్లు పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యంగా ఉంటున్నారన్నారు. ప్రజారోగ్యానికి భంగం కల్గించేలా విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న ఏ స్థాయి అధికారులపైన అయినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.శానిటరీ సూపర్వైజర్లు పర్యవేక్షణ లోపం వలన పారిశుధ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని,వారి పనితీరును కూడా సమీక్ష చేస్తామన్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల కల్లా శానిటేషన్ సిబ్బంది, ఇన్స్పెక్టర్లు,సూపర్వైజర్ల హాజరు నివేదిక తమకు పంపాలని ఆదేశించారు.

## చిరుత కనిపించిందా... లేదా

**హైదరాబాద్ :** మియాపూర్ మెట్రో స్టేషన్ దగ్గర కనిపించిన చిరుత ఎక్కడ? పోలీసులు దాని ఆచూకీ కనుకున్నారా? లేదా? హైదరాబాద్‌లో ప్రస్తుతం వినిపిస్తున్న ప్రశ్న ఇది. నిన్న రాత్రి మియాపూర్ మెట్రో స్టేషన్ వెనుక నిర్మాణంలో బిల్డింగ్ లో పని చేస్తున్న కార్మికులు చిరుతను చూశారు. సెల్‌ఫోన్లలో ఫొటోలు, వీడియోలు తీశారు. పోలీసులకు కూడా సమాచారం ఇచ్చారు. పోలీసులు అటవీ శాఖ అధికారులతో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లారు. కానీ.. చిరుత ఆచూకీ కనిపించలేదు. కానీ.. ఆ వీడియోలు మాత్రం క్షణాల్లోనే వైరల్ అయ్యాయి. ఈ మహానగరంలోకి చిరుత ఎక్కడ నుంచి, ఎలా వచ్చింది అనే అంశాన్ని గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు.అయితే.. మెట్రో స్టేషన్ వెనక 200 ఎకరాల మేర ఖాళీ స్థలం, అడవి ఉంది. అందులో నుంచే చిరుత వచ్చి ఉంటుందని అంటున్నారు. మరోవైపు ఇది చిరుత కాదని.. అడవి పిల్లి అయ్యి ఉండొచ్చనే అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు. అయితే.. స్థానికులు మాత్రం అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఎవరికైనా చిరుత ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పులి జాడ గుర్తించాలని నిర్ణయించారు. స్థానికులు మాత్రం క్షణక్షణం భయాందోళనలో ఉన్నారు. చిరుత ఎక్కడి నుంచి వచ్చిందనే దాని కంటే ఎక్కడి వెళ్లిందనేది అనేది వింతగా మారింది. అది మళ్లీ అటవీ ప్రాంతంలోకి వెళ్లిపోయిందా? లేకపోతే జనావాసాల్లోనే తిరుగుతుందా? అని భయాందోళన నెలకొంది.హైదరాబాద్ నగరంలోని మియాపూర్ మెట్రో స్టేషన్సమీపంలో చిరుత పులి సంచరించినట్లు ఓ వీడియో వైరల్‌గా మారిన తరుణంలో.. ఆ వీడియోపై అటవీశాఖ అధికారులు క్లారిటీ ఇచ్చారు. మియాపూర్‌లో సంచరించింది చిరుత పులి కాదని.. అడవి పిల్లి అని అధికారులు నిర్ధారించారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.నిన్నటి నుంచి కూడా ఫారెస్ట్ అధికారులు ఆ జంతువు కోసం సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. అది సంచరించిన ప్రాంతాలను పరిశీలించారు. ఫైనల్ గా పగ్ మార్క్స్ ఆధారంగా అది పులి కాదు.. పిల్లి అని తేల్చారు. ఇక్కడ తిరిగిన జంతువు పాదముద్రలు 3.5 సెంటీమీటర్లు ఉన్నాయని శంషాబాద్ ఆఈూ విజయానంద్‌రావు తెలిపారు.

# ఆలయాన్ని శుభ్రం చేస్తున్న హిందూవులపై పోలీసుల లాఠీచార్జీ హేయం

**మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ**



**రాజేంద్రనగర్,అక్టోబర్ 19** సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ దేవాలయంపై ఒక దుర్మార్గుడు దాడి చేసిన సందర్భంగా శాంతియుతంగా ఆలయాన్ని శుభ్రం చేస్తున్న వారిపై పోలీసులు దాడులు చేయడం హేయమైన చర్య అని సీనియర్ బీఆర్ఎస్ నాయకులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...ముత్యాలమ్మ దేవాలయంపై దాడి చేసిన దుండగులను పక్కన పెట్టి హిందూవులపై దాడులు చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.పోలీసులు హిందూవుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా పోలీసులు అతిగా ప్రవర్తించడం సరైంది కాదని అన్నారు.ఈ మేరకు పోలీసుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్.వెంకటేష్ కురుమ తెలిపారు.నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## గంజాయి అమ్ముతూ అడ్డంగా దొరికిన 4 సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు

**హైదరాబాద్ :** అత్యాశ, భయం.. ఈ రెండూ మనిషిని ఎంత దూరమైనా తీసుకెళ్తుంది, ఎంతటి తప్పునైనా చేస్తుంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం, నెల తిరక్కుండానే జీతం.. హ్యాపీగా సినిమాలు చూస్తూ, ఫ్రెండ్స్‌తో పార్టీలు చేసుకుంటూ లైఫ్‌ను ఎంజాయ్ చేయాల్సిన యువకులు తపపుడు దారి వెతుక్కున్నారు. వచ్చిన జీతం చాలట్లేదు అనుకున్నారో లేక సైడ్ ఇన్‌కమ్‌గా పనికొస్తుంది అనుకున్నారో కానీ ఓ దందాకు తెర తీశారు. అది చట్టబద్ధమైనది అయితే అందరూ మెచ్చుకున్ననే వారు, కానీ హైదరాబాద్‌కు చెందిన ఈ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు చేసిన పనికి పోలీసులు కటకటాల్లోకి పంపించారు. హైదరాబాద్ లోని కేపీహెచ్‌బీకి చెందిన 4 యువకులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ స్థానికంగా ఓ హాస్టల్‌లో ఉంటున్నారు. ఇదే సమయంలో ఉద్యోగం చేస్తూనే మాదక ద్రవ్యాలను విక్రయిస్తూ పోలీసులకు రెడ్ హ్యాండెండ్‌గా దొరికిపోయారు. విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు ఆ కుర్రాళ్లపై నిఘా పెట్టారు. ఈ క్రమంలోనే మాదక ద్రవ్యాలు అమ్ముతుండగా బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.తమకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు.. ఎస్వోటీ పోలీసులు ఆ యువకులపై నిఘా పెట్టారు. సరిగ్గా మాదకద్రవ్యాలు అమ్ముతున్న సమయంలో హాస్టల్‌పై దాడి చేసి.. నలుగురు యువకులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ క్రమంలో యువకుల నుంచి 1600 గ్రాముల ఎండు గంజాయిని, 4 మొబైల్ ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.కాగా హాస్టల్స్‌లో గంజాయి పట్టుబడడం ఇదే తొలిసారి కాదు. గతకొన్ని రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఎస్సార్‌నగర్‌లో కూడా గంజాయి, డ్రగ్స్ కళకళం రేపింది. ఎస్సార్ నగర్‌లోని ఓ బాయ్స్ హాస్టల్‌లో సోదాలు నిర్వహించిన అధికారులు ఏంగా 12 లక్షల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోవడం అప్పట్లో సంచలనంగా మారింది. 250 గ్రాముల గంజాయి, 115 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్ లభ్యం కావడం అందరినీ షాక్‌కి గురి చేసింది.

## వ్యవసాయ వర్సిటీ నూతన ఉపకులపతిని సన్మానించిన ఉద్యోగులు..



**రాజేంద్రనగర్,అక్టోబర్ 19** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జానయ్య,వైస్ ఛాన్స్ లర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్,జాయింట్ సెక్రెటరీ జయరాం,దశరథ్, బిక్షపతి,జాంగీర్,రమేష్,సంతోష్ గౌడ్,కృష్ణ, సంజీవరెడ్డి ఇతర ఉద్యోగస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ చౌరస్తాలో మాలల ఆత్మగౌరవం సభ వాల్ పోస్టర్ రిలీజ్..



**తుర్కయంజాల్,అక్టోబర్19(సూర్యరేఖ)** నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తుర్కయంజాల్ మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో మాలల ఆత్మగౌరవ సభ వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక, కో–ఆర్డినేటర్ చైర్మన్ గద్ద శ్రీనివాస్,తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చెవుల దశరథ,లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జై బీమ్ యువజన సంఘం,మాజీ అధ్యక్షులు నల్లవెల్లి వెంకటేష్, చక్రపాణి తావుల శ్రీనాథ్,చెవుల నరేందర్,సల్వాది యాదగిరి,సల్వాది రమేష్,మద్దెల కృష్ణ,కామల రామస్వామి,నీరెడ్డి రాజు,సుందరయ్య టీచర్,రాము,రేనాన్ సామ్రాట్,సాయి గౌరవ్,బల్ రామ్,వినోద్,భాను ప్రసాద్,లక్ష్మయ్య,కృష్ణయ్య,కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు..



**రామాయంపేట,అక్టోబర్19(సూర్యరేఖ)** నార్సింగి మండల పరిధిలో శేరిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు శనివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవర్ధన్. చిన్న శంకరంపేట్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోతరాజు మనోజ్ లు మాట్లాడుతూ.. శేరిపల్లి గ్రామం నుంచి మిర్జాపల్లి రైల్వే స్టేషన్ బిటి రోడ్డు ఏర్పాటుకు ఆర్ అండ్ బి నుంచి ఒక కోటి రూపాయలు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే రోహిత్ రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రోడ్డును బిటి రోడ్డుగా మార్చేందుకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాళ్ల చిన్న కృష్ణ గౌడ్,నరసింహులు గౌడ్, ధర్మ, సిద్ధ రాములు,రామగౌడ్,మహిళలు నాయకులు స్వప్న, లత,వసంత, రమ, అను రాధ,తదితరులు పాల్గొన్నారు.

## కోమటిపల్లి తాండ బిటి రోడ్డునీ పూర్తి చేస్తాం..

**మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్**





**రామాయంపేట,అక్టోబర్ 19(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపల్ పరిధిలోని కోమటిపల్లి తండా బీటీ రోడ్డు చాలా రోజులుగా పెండింగ్ లో ఉండడంతో పాటు వర్షాకాలం చాలా ఇబ్బందులకు గురవుతున్నామని గతంలో వచ్చినప్పుడు తండావాసులు అధికారులకు,ప్రజాప్రతినిధులకు ఫోటోలు వాట్సాప్ లో పెట్టి తెలియజేయడం జరిగింది.దానిపై తండవాసులందరూ మున్సిపల్ చైర్మన్ కు తెలియజేయడంతో ఆయన కోమటిపల్లిని సందర్శించి రెండు రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తండావాసులు తెలిపారు.మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,మేనేజర్ శ్రీనివాస్, తండావాసులు,తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన.
# సొసైటీ చైర్మన్ నాగులగారి మల్లేశంగౌడ్





**కొల్చారం,అక్టోబర్19 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నాగులగారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో టిపిసి సెంటర్ వరి కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం డైరెక్టర్లు రైతుల సమక్షంలో లాంచనంగా ప్రారంభించారు.కొనుగోలు కేంద్రంలో రైతు దూదేకుల షరీఫ్ వరి ధాన్యాన్ని తూకం వేయడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మల్లేశంగౌడ్ మాట్లాడుతూ. రైతులందరూ సమన్వయంతో ఉండాలని, సెంటర్ నిర్వాహకులకు సహకరించి ప్రతి రైతు కూడా తన వరి ధాన్యాన్ని తేమశాతం తగ్గిన తర్వాతనే సెంటర్ దగ్గరికి తీసుకురావాల్సిందిగా రైతులకు సూచన చేయడం జరిగింది.ఎందుకంటే వరి కొనుగోలు స్థలం చిన్నగా ఉన్నందున వచ్చిన వరి ధాన్యం ప్రతి రైతు ఆరబెట్టుకుంటే ఇక్కడ స్థలం సరిపోదు కాబట్టి ప్రతి రైతు ఈ విషయంలో ప్రత్యేకంగా నిబంధనలు పాటించాలని రైతులకు సూచించారు.గవర్నమెంట్ చెప్పిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైతే మాటిచ్చిన ప్రకారం సన్నధాన్యానికి రూ.500 బోనస్ ఈ వర్షాకాలం నుంచి మొదలవుతుందన్నారు.కాబట్టి దళాలను నమ్మి మోసపోవద్దని ప్రతి రైతు కూడా కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకుని ఏదైతే గవర్నమెంట్ చెప్పిన ప్రకారం రూ.500 బోనస్ తీసుకొని ప్రతి రైతు సంతోషంగా ఉండాలని తెలిపారు.ఇదే ప్రభుత్వ ధ్యేయం కాబట్టి ప్రతి రైతు కూడా వరి కనుగోల కేంద్రానికే వారి ధాన్యాన్ని తీసుకురావలసిందిగా ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ తంగళ్ళ ప్రభాకర్,పిఎసిఎస్ సీఈవో నవీన్ కుమార్,డైరెక్టర్లు షేర్ పల్లి షేకులు,చిట్యాల పోచయ్య,అందులపల్లి శ్రీరాములు,అక్కెం శ్రీనివాస్,చాతరి ప్రమీల,గ్రామ రైతులు శేరిపల్లి రాజయ్య,ఎంచర్ల శేఖర్ యాదవ్, పెద్దక్క శేకర్,యాదవ్, గోపాల్, యాదవ్,మల్కే శ్రీశైలం,పిచ్చకుంట్ల ఏగొండ,వడ్ల సంతోష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల వనదుర్గ మాత అమ్మవారిని దర్శించుకున్న హైకోర్ట్ జడ్జి




జస్టిస్ విజయసేన్ రెడ్డి

**కొల్చారం,అక్టోబర్ 19(సూర్యరేఖ)** హైకోర్టు జడ్జి జస్టిస్ విజయ్ సేవన్ రెడ్డి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాతను దర్శించుకున్నారు.ఈ మేరకు శనివారం హైకోర్టు జడ్జి విజయ్ సేవన్ రెడ్డికి పూల బొకేలతో మెదక్ జిల్లా జడ్జి లక్ష్మిశారద,సీనియర్ సివిల్ జడ్జి జితేందర్,ఎస్పీ ఉదయ్ కుమార్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఘనంగా స్వాగతం పలికారు.ఆయనకు ఆలయ సిబ్బంది,ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి రీటాలాల్ చంద్,నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి అనిత,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ గౌడ్,బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీపతిరావు, న్యాయవాదు లు ప్రతాపరెడ్డి, జనార్దన్ రెడ్డి బాలయ్య,శ్రీనివాస్ గౌడ్,ప్ర శాంత్,చిరంజీవి, రవి గౌడ్ జిల్లా పాలన యంత్రాంగం బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పోలీస్ రెవిన్యూ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి నుండే రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి,అక్టోబర్ 19(సూర్యరేఖ)** పాఠశాల స్థాయి నుండే రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలపై అవగాహన కల్పించికోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. పోలీసుశాఖ వారి ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ కు అవగాహన,క్విజ్ పోటీని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవడంతో పాటు,తోటీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, కుటుంబీకులకు, ఇరుగుపొరుగు వారికి తెలియపరుస్తూ అవగాహన కల్పించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ లను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని వివిధ 61 పాఠశాలల్లో 122 మంది అంబాసిడర్స్ లను నియమించడం జరిగిందన్నారు.ప్రతీ ఒక్కరికీ డ్రైవింగ్ రూల్స్ తెలియడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించవచ్చు అన్నారు.జిల్లా ఎస్పీ సింధుశర్మ మాట్లాడుతూ...జిల్లాలో 520 గ్రామాలుండగా గత సంవత్సరం సుమారు 500 లకు పైగా ప్రమాదాలు జరిగాయని,ప్రతీ రోజూ ఒక గ్రామంలో ప్రమాదం జరిగినట్లు అవగతం అవుతున్నదని అన్నారు. జిల్లాలో రెండు జాతీయ రహదారులున్నాయని,ప్రతీ వాహన చొదకుడు అప్రమత్తంగా వాహనాలను నడిపించాలన్నారు. ప్రమాదాలు చేసినవారికి కొత్త చట్టం ప్రకారం 10 సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని తెలిపారు.రోడ్డు భద్రతా కార్యక్రమాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో 61 పాఠశాలల్లోని 122 మంది విద్యార్థులను అంబాసిడర్స్ గా నియమించడం జరిగిందని,ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు,డిఎస్పీ నాగేశ్వర్ రావు,పోలీసు అధికారులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మారక దినోత్సవం లో పాల్గొన్న షబ్బీర్ అలీ..



**కామారెడ్డి,అక్టోబర్ 19( సూర్యరేఖ)** హైదరాబాద్ చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ 34వ సద్భావన యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్సీ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. రాజీవ్ సద్భావన అవార్డును మాజీ మంత్రి డాక్టర్ గీతారెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ...దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని అన్నారు.దేశం సమైక్యంగా ఉండాలని,ఇందిరాగాంధీ ప్రాణాలు వదిలారని గుర్తు చేశారు.నేడు దేశాన్ని పాలిస్తున్న నాయకులు ఆనాడు స్వతంత్ర ఉద్యమంలో పాత్ర ఉందా అని ప్రశ్నించారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న కార్యక్రమాలు 90 శాతం మంది ప్రజలు స్వాగతిస్తున్నారని ఆయన తెలిపారు.ఈ సద్భావన యాత్ర సంస్కరణ దినోత్సవంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి తోపాటు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి..

దళిత సంఘాల డిమాండ్



**కొల్చారం,అక్టోబర్19(సూర్యరేఖ)** కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో గత వారం రోజుల కిందట కొంతమంది వ్యక్తులు దళితులపై దాడి చేయడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న దళిత సంఘాల నాయకులు తుక్కాపూర్ గ్రామానికి చేరుకొని అక్కడ విషయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ.. 78 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా దళితులపై దాడులు చేయడం సిగ్గుచేటుగా భావిస్తున్నామన్నారు. దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల గ్రామంలో లేదా రంగంపేట అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాలు,ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఆకుల పెంటయ్య,సీనియర్ జర్నలిస్టు గామిని జైపాల్, సిపిఎం కార్యదర్శి నాగరాజ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య,ఎలుక గంగయ్య, దుర్గేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి..

ఎమ్మెల్యే మదన్ మోహన్



**కామారెడ్డి,అక్టోబర్ 19(సూర్యరేఖ)** వడ్ల కొనుగోలు కేం ద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు.పీఏసీఎస్ ఆధ్వర్యంలో శనివారం నాగిరెడ్డి పేట్ మండలంలోని మల్తూమ్మద సొసైటీ పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రామ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని,ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని రైతులకు వెల్లడించారు.కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు లేకుండా రైతులకు మోసం జరగకుండా తూకం వేయాలని అన్నారు.రాబోయే రోజుల్లో ప్యాడి క్లీనింగ్ మిషన్ లు కొనుగోలు చేసి రైతులకు ఆసరాగా నిలుస్తామన్నారు.కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే సహించేది లేదు అని ఎమ్మెల్యే మదన్ మోహన్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.రైతులు సంతోషంగా ఉంటే గ్రామాలు,రాష్ట్రాలు,మన దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు.రైతులను ఇబ్బంది పెట్టిన వారిపైనా చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలి అని అధికారులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రామ్ రెడ్డి,మాల్తూమ్మెద సొసైటీ ఛైర్మన్,ఎల్లారెడ్డి ఏఎంసీ డైరెక్టర్లు నాగిరెడ్డి,పెట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,కిసాన్ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాలపై దాడుల్ని ఆపాలి.
## విశ్వహిందూ పరిషత్.



**కామారెడ్డి,అక్టోబర్19(సూర్యరేఖ)** హిందూ దేవాలయాలపై దాడుల్ని ఆపాలని శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద విశ్వహిందూ పరిషత్ ధార్మిక హిందూ సంస్థలు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.గత మూడు రోజుల క్రితం కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో మూడు ఆలయాలను ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.తక్షణమే ఆలయాలను పునర్నిర్మానం చేపట్టాలని కోరారు.హిందూ దేవాలయాలపై దాడులు ఆపకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం వి హెచ్ పి జిల్లా నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతిరోజు దేవాలయాలపై ఏదో విధంగా దాడులు జరుగుతున్నాయని,వాటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం కావడం పట్ల ఈ నిరసన చేపట్టినట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకొని,ఆలయాలను కాపాడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని,విశ్వహిందూ పరిషత్,ధార్మిక హిందూ సంస్థల ప్రతినిధులు, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుల భరత్,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి హెచ్ డిఎఫ్ సి బ్యాంకు వారి ఆఫర్..



**బెల్లంపల్లి,అక్టోబర్19 (సూర్యరేఖ)** బెల్లంపల్లి హనుమాన్ బస్తీలో హెచ్ డి ఎఫ్ సి కస్టమర్ సర్వీస్ వారి వెహికల్ లోన్ మేళా ప్రారంభించి ప్రజలకు అవగాహన కల్పించారు.హెచ్ డిఎఫ్ సి బ్యాంకు ఉద్యోగులకు సులభ వాయిదా పద్ధతులలో ప్రజల వద్దకే వచ్చి తమ సేవలను అందించుటకు శనివారం హనుమాన్ బస్తీలో తమ శాఖ తరపున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెహికల్ లోన్ త్వరగా ప్రజలకు అందించుటకు ఈ కార్యక్రమం చేశామని బ్యాంకు సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా హెడ్ అఖిల్,రిలేషన్ షిప్ ఆఫీసర్ దేవరాజు, టూ వీలర్ బిడిఆర్ మురళి,కార్ లోన్ బిడిఆర్ శ్రీనివాస్ పర్సనల్ లోన్,బిడిఆర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడి చేసినవారిని వెంటనే అరెస్ట్ చేయాలి





**అట్రాసిటీ కేసు నమోదైనా నేటికీ అరెస్ట్ చేయలేదు..**

**ప్రజానాయకుల నీడలో నిందుతులు..**

**సిపిఎం డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్రె ప్రభాకర్**

**జాతీయ మాలమహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి అక్కుల పెంటయ్య**

**కొల్చారం,అక్టోబర్19 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో దళితులపై జరిగిన సంఘటన హేయమైనా చర్య అని సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పురే ప్రభాకర్,జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచారం కార్యదర్శి అక్కుల పెంటయ్య అన్నారు.శనివారం దాడికి గురైనా దళితులతో వారు కలిశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఒకవైపు అంతరిక్షంలోకి వెళ్తున్న సైన్స్ ఒకవైపు ఉంటే నేడు గ్రామాలలో అంటూ,ముట్టు అంటూ దళితులపై నేటికీ దాడులు నిర్వహిస్తూ మానసికంగా, శారీరకంగా హింసిస్తున్న సందర్భాలు జరగడం సిగ్గుచేటు అన్నారు.కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో బతుకమ్మలు ఆడుతున్న సందర్భంలో కరెంట్ పాయిందని ఫోన్ టార్చ్ వేసుకొని పక్కనుండి వస్తున్న దళిత యూవకుడు రమేష్ ని అమ్మాయి ఫోటో తీసావు అంటూ భూతుమాటలు తిడుతూ భౌతిక దాడి చేయడం సరైనదికాదన్నారు.తన కొడుకుని ఎందుకు కొడుతున్నారని అడగడానికి వచ్చిన రమేష్ తండ్రిపై కూడా భూతుమాటలు తిట్టడంతో అక్కడినుండి వారింటికి వెళ్లిపోయిన వెంటాడి దళితుల ఇండ్లలోకి చొరబడి కొట్టడం ఏంటని ప్రశ్నించారు. చుట్టుపక్కల ఉన్న తోటి దళితులు అడిగిస్తే మీ మాదిగ లంజకొడుకులకు బాగా ఎక్కువైంది ఏమి పీకుతారురా అంటూ రాళ్లతో, కట్టెలతో ఐలి రాములు,నవీన్, కిరణ్, నరేష్, కష్పర్ల గోపాల్,ధర్జన మల్లమ్మలు చిన్నలచికారీ శేఖయ్య, ధనయ్య, దేవయ్య, సౌందర్య,పాపవ్వ,రమేష్ పై పిడి గుద్దులు గుద్దుతూ రాళ్లు,కట్టెలతో దాడిచేసారన్నారు.ఈ విషయం తెలుసుకున్న పోలీస్ వారు వీడియోస్ తీస్తుంటే ట్యాబ్లు గుంజుకునే ప్రయత్నం చేయడం అంటే ఎంతగా కసితో దళితులపై దాడి చేసారో అర్థం అవుతుందాన్నారు. గ్రామంలో కులాలకు అతీతంగా ఓట్లు వేసి గెలిపించిన స్థానిక తాజా మాజీ సర్పంచ్ ఇరువర్గాలకు నచ్చచెప్పి మాట్లాడాలిసిపోయి నిందితుల పక్షాన అండగా నిలబడటం దూర్మార్గమన్నారు. బాధితులను పరామర్శించాల్సిన ప్రజా ప్రతినిధి ఇలా చేయడం సిగ్గుచేట్టన్నారు. నిందితులపై 11వ తేదీన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైనా నేటివరకు ఎందుకు అరెస్టు చేయలేదో అధికారులు చెప్పాలని డిమాండ్ చేసారు. నర్సాపూర్ నియోజకవర్గంలో నర్సాపూర్,కౌడిపల్లి, శివ్వంపేట కొల్చారం,వెల్దుర్తి అన్ని మండలంలో దాడులు జరుగుతున్న అధికారులు అవగాహనా సాధస్సులు జరపాకపోవడం వారి నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని మండిపడ్డారు. కావున వెంటనే కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపాలని డిమాండ్ చేసారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ప్రజా,దళిత సంఘాలతో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టులు జైపాల్, ఎమ్మార్పీఎస్ సంజీవులు, దళితులు దుర్గయ్య, పాపయ్య, దేవయ్య,తదితరులు ఉన్నారు.

# మండల కేంద్రంలో మాల మహానాడు సమీక్ష సమావేశం..

**మాలల మహాపాదయాత్ర విజయవంతం చేయాలి..**

**మాల మహానాడు రాష్ట్ర పోలీట్ బ్యూరో చైర్మన్ రాక్యం శ్రీరాములు**



**నిజాంపేట,అక్టోబర్19(సూర్యరేఖ)** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం మాలల మహా పాదయాత్ర విజయవంతం చేయాలని మాలమహానాడు రాష్ట్ర పోలీట్ బ్యూరో చైర్మన్ రాక్యం శ్రీరాములు,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ,అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో శనివారం మాల మహానాడు మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శ్రీరాములు,కల్లూరి సంజీవ,మీడియాతో మాట్లాడుతూ...ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఈనెల 25 నుండి భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు మాలల మహాపాదయాత్ర కొనసాగుతుందన్నారు.ఈ మహా పాదయాత్ర కార్యక్రమానికి మాలలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమీక్ష సమావేశానికి హాజరైన మాల కులస్తులందరికీ మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య,ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆకుల పెంటయ్య,సంయుక్త కార్యదర్శి ఆరుట్ల శివ,జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ల ఆనంద్ కుమార్,కార్యదర్శి దుబాసి సంజీవ్,రామయంపేట మండల అధ్యక్షులు బైరం సిద్ధన్న, బిక్షపతి,నిజాంపేట మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య, మండల బాధ్యులు బత్తుల రాజయ్య,టంకరి లక్ష్మణ్,బ్యాగరి చంద్రం,బత్తుల జగన్, బండారి సిద్ధ రాములు బత్తుల బాబు, రాగులబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఉద్యమ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి..

**ఎంసీపీయూ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పిలుపు**

**బెల్లంపల్లి,అక్టోబర్19 (సూర్యరేఖ)** బెల్లంపల్లి కొత్త బస్టాండ్ చౌరస్తాలో ఏపూరి ఎర్ర సూర్యుడు మాజీ శాసనసభ్యులు,ఎంసిపిఐయు అగ్ర నాయకులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతిని ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయకార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ...కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ ఎస్ మండలం ఏపూరి గ్రామంలో పుట్టి చిన్నతనంలోనే కమ్యూనిస్టు భావాలను కలిగి కామ్రేడ్ సుందరయ్య బాటను ఎంచుకున్నారని తెలిపారు. ఆనాడు పార్టీ ఆదేశానుసారం నర్సంపేట పోయి ఆదివాసి గిరిజనుల హక్కులకై నిరంతరం పోరాడుతున్న సమయంలో అక్కడ ఉన్నటువంటి బూర్జువ భూస్వామ్య గుండాలచే అనేకసార్లు హత్యా ప్రయత్నాల నుండి బయటపడ్డారని గుర్తు చేశారు. అక్కడున్న ఉద్యమాన్ని నిలబెట్టుటలో కీలక పాత్ర పోషించడం జరిగిందని తెలిపారు.భూస్వాములు అనేక మందిని హత్యలు చేసి ఉద్యమాన్ని దెబ్బతీయాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా కామ్రేడ్ ఓంకార్ వారికి అండదండలుగా ఉంటూ పార్టీని, ప్రజలను కాపాడుతూ నర్సంపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఐదుసార్లు ఏకతాటిగా గెలిచి ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిన అమరజీవి, మృత్యుమ్ జయులు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ అని పొగడ్తలతో ముంచేత్తారు.వారి ఆశయ సాధన కోసం రాష్ట్రంలోని నలుమూలల ప్రతి గ్రామంలో వారి వర్ధంతిని ఈనెల 17 నుండి 31 వరకు చేయాలని అందులో భాగంగానే బెల్లంపల్లి పట్టణంలో మంచిర్యాల జిల్లాకమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.మహానుభావుని ఆశయాలను తీసుకపోవటంలో సామాజిక న్యాయం బహుజన రాజ్యాధికారం బీసీ జన గణ కార్యక్రమాలను తీసుకొని ఈ ప్రాంతంలో ఎంసిపిఐయు ఉద్యమాలు చేస్తున్నదని,కామ్రేడ్ ఓంకార్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకపోవట కొరకు బహుజనులకు ఈ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీలు వెనుకబడి రాజ్యాధికారం దూరంగా ఉన్నటువంటి విషయాన్ని కామ్రేడ్ ఓంకార్ గ్రహించి మహాజన ఫ్రంట్ ను స్థాపించి తొమ్మిది కమ్యూనిస్టు పార్టీలను ఏకం చేసి సామాజిక న్యాయమే ధ్యేయంగా తుదిశ్వాస వరకు పనిచేశారని తెలిపారు.వారు స్థాపించిన ఎంసిపిఐయు పార్టీ దేశంలో విస్తరించి 17 రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేసుకొని వారి ఆశయబాటలో పయనించినప్పుడే వారికి ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్నాయని,వారి ఆశయాలను అందిపుచ్చుకుని ఆయన బాటలో పాయనించినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వల్లమవుతామని తెలిపారు.ఈకార్యక్రమంలో ఆరెపల్లి రమేష్,సతీష్,తొగరి రాహుల్, అరుణ్, రాజు, శ్రీను, మంజిత్,తదితరులు పాల్గొన్నారు.



## 28 వరకు డిగ్రీ పరీక్ష ఫీజు గడువు పెంపు..

**ఒకటి,మూడు,ఐదు సెమిస్టర్లకు అవకాశం..**

**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**



**బెల్లంపల్లి,అక్టోబర్ 19(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు 1,3,5వ సెమిస్టర్ల రెగ్యులర్, బ్యాక్లాగ్ పరీక్ష ఫీజులను చెల్లించడానికి గడువును ఈనెల 28వ తేదీ వరకు పెంచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఫీజు గడువు చెల్లింపు తేదీలను పొడిగించారని పేర్కొన్నారు.పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 28వ తేదీ వరకు ఆన్లైన్లో చెల్లించవచ్చని వివరించారు.కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు విద్యా సంవత్సరాలు పూర్తి చేసుకుని బ్యాక్లాగ్ పరీక్షలు రాయాలనుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీఏ,బీకాం,బీఎస్సీ కోర్సులకు సంబంధించిన విద్యార్థులు ఈ విషయమై కళాశాల కార్యాలయంలో పని దినాలు,పని వేళల్లో సంప్రదించాలని కోరారు.ఫీజులు చెల్లించిన విద్యార్థులు సంబంధిత పత్రాలను కళాశాల కార్యాలయంలో అందజేయాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు.

## పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం..



**నిజాంపేట,అక్టోబర్19(సూర్యరేఖ)** మండల కేంద్రంతోపాటు,రాంపూర్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ విద్యార్థి తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ. విద్యార్థులను టీవీ మొబైల్ లకు దూరంగా ఉంచాలని ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించేలా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ, పద్మజ,ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్,సుకన్య,నరేష్,కుమారస్వామి, శ్రీనివాస్, నరేష్, బాలమణి,ప్రమీల,పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత..



**నిజాంపేట,అక్టోబర్19(సూర్యరేఖ)**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నిరుపేదలకు వరంగా మారిందని నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రానికి చెందిన జిట్టి విజయలక్ష్మికి రూ.33,500 గెరిగంటి హరీష్ కు రూ.19,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. నిరుపేద కుటుంబాలకు ఆరోగ్యరీత్యా మెరుగైన వైద్యం కొరకై సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్,మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ మండల అధ్యక్షుడు జిట్టి మారుతి,పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్,రవీందర్ రెడ్డి,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,తీగల రాజేందర్ గౌడ్,తలహా,తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిలిపివేతపై నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులు..

**సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**



**నిజాంపేట,అక్టోబర్19(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోకుండా ఉన్న రైతు భరోసా పథకం లేదంటూ చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా పథకం వెంటనే అమలు చేయాలంటూ నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిజాంపేట మండల కేంద్రంలో శనివారం ధర్నా రాస్తారోకోతో పాటు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ...పంట పెట్టుబడి సహాయంగా అందించే రైతు భరోసాను నిలిపివేస్తున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం సిగ్గుచేటు అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి దసరా పండుగకు రైతు భరోసా ఇస్తామన్న హామీ ఇప్పటివరకు హామీ అమలు కాకపోవడంతో రైతు భరోసా పథకమును ఎత్తివేస్తున్నట్లు మంత్రి మాట్లాడం రైతులకు అన్యాయం చేయడం తగదన్నారు. రైతులను ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అయ్యేవరకు,రైతు భరోసా ఇచ్చేవరకు రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరిపాటి సుధాకర్ రెడ్డి,సొసైటీ చైర్మన్ బాపురెడ్డి,బిజ్జ సంపత్,అబ్దుల్ అజీజ్, ఆకుల మహేందర్,రెడ్డిశెట్టి రవీందర్,బజార్ స్వామిగౌడ్, మావురంరాజు, నాయి నిమహేష్ లక్ష్మణ్,నరేందర్,నగేష్,తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కాలనీలో విషసర్పాలు. కాలనీవాసులు జరభద్రం





**రామాయంపేట,అక్టోబర్19(సూర్యరేఖ)** రామాయంపేట కెసిఆర్ కాలనీ వాసులందరూ అలర్ట్ గా ఉండాలి.. ఎందుకంటే మనం అడవి ప్రాంతంలో ఉన్న మనకు కొన్ని విష సర్పాలు,అడవి పందులు, జంతువులు తిరుగుతున్నందున వాటి వల్ల మనం ఎలాంటి నిర్లక్ష్యం వహించిన బాధ్యత మనమె వహించిన వాళ్ళం అవుతాం..కాబట్టి అందుకోసం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉన్న వారి వెనకాల ఉన్న చెత్తాచెదారాన్ని ఆ పొదలను తీసేయండి..పెద్ద పాములు వచ్చి ఆ పొదల్లో ఉంటే మనకు ఏమీ కనపడవు..అందుకోసం అందరూ జాగ్రత్త పాటించండి. తమ ఇళ్ళ చుట్టూన చెత్తాచెదారం పొదలను ఉంచుతున్నారు. వాటిని తక్షణమే తొలగించే ఏర్పాటు చేయండి.లేకుంటే రేపు పొద్దున బాధపడేది మనమే.గత శుక్రవారం రాత్రి 12 గంటల ప్రాంతంలో మన కాలనీకి వస్తుండగా హైవే బ్రిడ్జి వద్ద క్రింద నుండి రోడ్డుకి అడ్డంగా పెద్ద కొండచిలువ వెళ్తుంది.అది గ్రహించిన వారు ఇద్దరే ఉండడంతో భయంతో ఈ పూర్తి వీడియో కూడా తీయడం జరిగింది.కావున కాలనీవాసులందరూ అలర్ట్ గా ఉండాలి.గతంలో కూడా ఇలాంటి సంఘటనలు రెండుసార్లు జరిగాయి.మళ్ళీ ఇలాంటివి పునరావృతం కాకుండా మనం పటిష్ట భద్రతగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.దయచేసి తమ ఇళ్ల చుట్టూ ఉన్న చెత్త కుప్పలను తీసేయండి.ఈ విషయమై రామయంపేట అటవీ శాఖ ఫారెస్ట్ రేంజర్ విద్యాసాగర్ సార్ కి వీడియోతో పాటు ఫోన్ లో కూడా మాట్లాడి చెప్పడం జరిగింది. అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాస్ నాయక్ తో పాటు అధికారులు కాలనీ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కాలనీవాసులు తమ బాధలను చెప్పుకున్నారు. కాలనీవాసులతో మాట్లాడి మళ్లీ ఇటువంటివి కనిపిస్తే సమాచారం ఇవ్వమని చెప్పారు.వాటిని పట్టిపిస్తామని కూడా హామీ ఇచ్చారు.

# బాల్య వివాహాల నిరోధానికి జిల్లాకో ప్రత్యేక అధికారి ఉండాలి








**స్పష్టం చేసిన సుప్రీంకోర్టు..**

**రామయంపేట,అక్టోబర్19(సూర్యరేఖ)** భారత సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనలు,ఆదేశాలు బాల్య వివాహల నిర్మూలన జరుగుతుందని విజన్ సంస్థ డైరెక్టరు వంగరి కైలాష్ తెలిపారు.విజన్ సంస్థ,జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థలు హర్షం వ్యక్తం చేసాయి.బాల్యవివాహాలు..చిన్నారుల విద్య,జీవన అవకాశాలను,ఆశలను చిదిమివేసి వారి ఆరోగ్యాన్ని, హక్కులను దెబ్బతీస్తాయంటూ సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.ఈ సామాజిక రుగ్మతను రూపుమాపేం దుకు బహుముఖ కార్యాచరణ అవసరమని స్పష్టం చేసింది.బాల్య వివాహాల నిషేధ చట్టాన్ని అమలు చేయాల్సిందేనని పేర్కొనడంతో పాటు ఈ లక్ష్య సాధనకు అనుసరించాల్సిన పలు మార్గదర్శకాలను కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలకు జారీ చేసింది.బాల్య వివాహం జరగక ముందే దానిని అడ్డుకోవాల్సిన ఆవశ్యకతను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం 141 పేజీల తీర్పులో నొక్కి చెప్పింది.బాల్య వివాహాలు మైనర్లకు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే స్వేచ్ఛను హరిస్తాయని పేర్కొంది.రుగ్మత వేళ్లూనుకోవడానికి గల కారణాలను గుర్తించడంతో పాటు బాల్య వివాహాల సమర్థకట్టడికి వ్యూహాలను రచించుకుని అమలు చేయాలని జస్టిస్ జె.బి. పార్థీవాలా,జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం తెలిపింది.దేశంలో బాల్య వివాహాలపై దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై విచారణ జరిపి ఈ తీర్పు వెలువరించింది.

**ఇవీ ధర్మాసనం మార్గదర్శకాలు..**

దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలోనూ బాల్య వివాహాల నిషేధ అధికారుల (సీఎంపీవో)ను ప్రత్యేకంగా నియమించాలి.వారికి ఈ ఒక్క బాధ్యతనే అప్పగించాలి.ఇతర విధులకు వినియోగించరాదు. ప్రత్యేక పోలీస్ విభాగం కూడా ఉండాలి.బాల్య వివాహాల నిషేధం కచ్చితంగా అమల య్యేలా చూడాల్సిన బాధ్యత సీఎంపీవోలేదే..ప్రతి మూడు నెలలకోసారి వీరి పనితీరును సమీక్షించాలని స్త్రీశిశు అభివృద్ధి, హోం శాఖలను ధర్మాసనం ఆదేశించింది. బాల్య వివాహాల నిషేధం అమలు క్రతువులో కలెక్టర్లు, ఎస్పీలనూ భాగస్వాములను చేయాలి.ఈ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాలి.

# మాదిగలు పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందాలి..






**మాదిగల సమగ్రాభివృద్ధే లక్ష్యం..**

**ఎంఐసిసిఐ ప్రెసిడెంట్ సుంచు రాజ్ కుమార్**

**అందోల్,అక్టోబర్19(సూర్యరేఖ)** మాదిగలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని, ఆర్థికంగా ఎంతో వెనకబడివున్నా మాదిగలు ఎంఐసిసిఐ సంస్థను ఉపయోగించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఎంఐసిసిఐ ప్రెసిడెంట్ సుంచు రాజ్ కుమార్ తెలిపారు.సంగారెడ్డిలో జరిగిన జిల్లా స్థాయి పారిశ్రామిక అవగాహన సదస్సులో ఎంఐసిసిఐ ప్రెసిడెంట్ సుంచు రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మాదిగలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే విద్యే ప్రధాన ఆయుధమన్నారు.మాదిగలను విద్య,ఉపాధి,ఆర్థిక, రాజకీయ రంగాల్లో ముందుంచడమే లక్ష్యంగా ముందు కెళ్లాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల సంస్థ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ...దళిత గిరిజనులు పరిశ్రమలు స్థాపించుటకు జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయం తీసుకోవాలని కోరారు.ఎస్సీ కార్పొరేషన్ ఎక్స్యూటివ్ డైరెక్టర్ రామచారీ మాట్లాడుతూ...కార్పొరేషన్ లోన్స్ తీసుకొనుటకు తమను సంప్రదించాలి అని తెలిపారు.నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎమ్మెస్ ఎంఇ యూసుఫ్ గూడ హైదరాబాద్ నుండి కోటేశ్వర రావు వివిధ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పథకాల గురించి సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంఐసిసిఐ ప్రధాన కార్యదర్శి బక్క నరసింహ, కోశాధికారి ఉట్కూరి సత్యేంద్ర కుమార్,ఉపాధ్యక్షులు అవునూరి సుధాకర్,పొట్ట మాధవి ఆర్గనైజేషన్ సెక్రటరీ కక్కెరావాడ శ్రీనివాస్,ఎగ్జ్యూటివ్ మెంబెర్స్ భాస్కర్, గుమ్మడి సతీష్,జానోలా అనిల్,ఒగ్గు నగేష్, సంగారెడ్డి జిల్లా ప్రతినిధులు ఇమ్మయ్య,రాయకోటి నరసింహ, సమ్మయ్య,వివిధ రంగాలకు చెందిన మాదిగ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## నేటి ప్రమాణస్వీకారం విజయవంతం చేయండి..



**కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి**

**కామారెడ్డి,అక్టోబర్19( సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఆదివారం ప్రమాణ స్వీకారం చేస్తున్న మద్ది చంద్రకాంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ లు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు.కావున కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు అనుబంధ సంస్థ నాయకులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆమె తెలిపారు.

## ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి..

**ఎస్సై శ్రీనివాస్ రెడ్డి**



**నిజాంపేట,అక్టోబర్19(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ ప్రారంభోత్సవానికి స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని,దీనిలో వాకింగ్, సైకిలింగ్, యోగ,కరాటే,కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఆరోగ్యమైన వంతమైన జీవితానికి ఓపెన్ జిమ్ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు.ఆదివారం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల గ్రామ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు జీడి తిరుపతి గౌడ్,జిపి స్వామి,బట్ట మహేష్,సిద్ధ రాంరెడ్డి,తిరుపతి,వినయ్ గౌడ్,ప్రశాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన..



**నిజాంపేట,అక్టోబర్19(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని శ్రీ శంకర హైస్కూల్ లో శనివారం స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,సైటింఫిక్ స్టూడెంట్ పెడరేషన్ కమిటీ సభ్యుడు నరేష్ ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మూఢనమ్మకాలు బాణామతి మంత్రాల నేపథ్యంలో అమాయకులను మోసం చేస్తున్న తీరును ప్రయోగాత్మకంగా ప్రదర్శన ద్వారా విద్యార్థులకు చూపించారు.సైన్స్ యుగంలో మూఢనమ్మకాలు నమ్మవద్దని ప్రజలను చైతన్యవంతులుగా చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని స్థానిక ఎస్సై శ్రీనివాస్ రెడ్డి,పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జయపాల్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ సునీత, కానిస్టేబుల్ బన్సీలాల్,రాజు ప్రిన్సిపాల్ అజిత్, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.


## మరుగుదొడ్లు,మూత్ర శాలలు లేక ఇబ్బంది పడుతున్నా విద్యార్థులు..



**బెల్లంపల్లి,అక్టోబర్19(సూర్యరేఖ)** కన్నెపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు లేక కన్నెపల్లి విద్యార్థిని,విద్యార్థులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల్లో, ఎంపీడీవో,అధికార దృష్టికి వినతిపత్రం రూపంలో ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ...ఇప్పటికీ ఐదు నెలల పైన పాఠశాల గడుస్తున్నప్పటికీ గతంలో కట్టిన మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ వాటిని మరమ్మత్తు చేయలేక అందులో నీరు లేక తీవ్ర దుర్వాసన తోటి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.ఇట్టి పాఠశాల మన ఊరు–మనబడి కింద మంజూరు అయినప్పటికీ అప్పటి కాంట్రాక్టు నిర్లక్ష్య వల్ల ఇలా దాపరిల్లిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా పాఠశాలలో స్కావెంజర్లను ప్రభుత్వం నియమించాలని తల్లిదండ్రులు అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు.తక్షణమే సమస్యలు పరిష్కరించాలని వారు అధికారులకు విన్నవిచ్చుకున్నారు.

# వైవిధ్దీకరణలో భాగంగా ఉద్యాన పంటలను ప్రోత్సహించండి





**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 19** రాష్ట్రంలో రోజురోజుకు పెరుగు తున్న వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించడంతోపాటు, వైవిద్దీకరణలో భాగంగా ఉద్యాన పంటలను భారీగా ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కోరారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా పదవి బాధ్యతలు తీసుకున్న డాక్టర్ దండ రాజిరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును ఆయన చాంబర్లో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ఒకే సాగు భూమిలో బహుళ పంటల సాగుతో రైతుల ఆదాయాలు పెంచే ఉత్తమమైన మార్గమని,దీనికి విశ్వవిద్యాలయం వెన్నుదన్నుగా ఉండి రైతుల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్య పంటలను మల్టీ స్టోరిడ్ పద్ధతిలో సాగు చేసుకునేలా రైతులకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు.ప్రత్యేకించి వరికి ప్రత్యామ్నాయంగా పామాయిల్, ఇతర తోట పంటలను ప్రోత్సహించాలని చెప్పారు. పెట్టిన పెట్టుబడి తక్కువ కాలంలో నే రైతుకు తిరిగి రావాలంటే ఉద్యాన పంటలు మార్గమని మంత్రి అన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా బాధ్యతలు తీసుకున్న ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

**రాజేంద్రనగర్,అక్టోబర్ 19** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా నియమితులైన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య శనివారం ఉదయం బాధ్యతలు చేపట్టారు.విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలోని ఉపకులపతి ఛాంబర్ లో ఈ కార్యక్రమం జరిగింది.ఇన్ ఛార్జి ఉపకులపతి,రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపుల్ కార్యదర్శి, వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ ఎం.రఘునందనరావు,ఐయేఎస్ నుంచి జానయ్య బాధ్యతలు స్వీకరించారు.అనంతరం విశ్వవిద్యాలయ అధికారులతో సమావేశమయ్యారు.ఇన్నాళ్ళూ ఇన్ ఛార్జి ఉప కులపతిగా విశ్వవిద్యాలయ పనితీరు మెరుగుపర్చటానికి సాధ్యమైనంత క్రిషి చేసానని రఘునందనరావు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ రంగం అత్యంత ప్రాధాన్యత రంగం అని ఆయన వివరించారు.రైతాంగం,వ్యవసాయ రంగ సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుంటున్నదని, విశ్వవిద్యాలయం ప్రభుత్వ






లక్ష్యాలకి అనుగుణంగా పనిచేయాలన్నారు.అధునాతన టెక్నా లజీలని, డిజిటల్ విధానాలని అందిపుచ్చుకోవాలని రఘు నందన రావు సూచించారు.జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో నూ,వ్యవసాయ విశ్వవిద్యాలయంలోనూ ఇప్పటికీ 15 హొదాల్లో బాధ్యతలు నిర్వర్తించానని ఉపకులపతి జానయ్య తెలిపారు.తాను ప్రతి హొదాను అధికారంలా కాకుండా బాధ్యత గా భావిస్తానని వివరించారు.సమష్టి క్రిషితో విశ్వ విద్యాలయాన్ని అగ్ర స్థానానికి తీసుకెళదామని జానయ్య పిలుపునిచ్చారు. బోధన,బోధనేతర సిబ్బంది ఉపకులపతి జానయ్యని కలిసి పుష్ప గుచ్చాలు అందించి అభినందించారు.

## సభ్యత్వ నమోదుకు చొరవతో పని చేయాలి.







**తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 19** రాష్ట్రంలో కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు ఎవరూ నమ్మడం లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే,మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం బీజేపీ సీనియర్ ముఖ్య నాయకులతో కలిసి శంషాబాద్ మున్సిపాలిటీ ఈలైట్ హొటల్ లో నిర్వహించిన సంస్థాగత పర్వం సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశంకు సునీల్ బన్సాలీతో కలిసి తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీతోనే రాష్ట్రం,దేశంలో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ పార్టీలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారని వివరించారు.ఈ మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం బీజేపీపార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు.సభ్యత్వ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి ప్రతి పోలింగ్ బూత్ లో 200 మందికి తగ్గకుండా సభ్యులను చేర్చాలని తోకల శ్రీనివాస్ రెడ్డి కోరారు.అన్ని వర్గాల ప్రజలను స్వచ్ఛందంగా బీజేపీలో చేర్పించాలని సభ్యత్వంతోనే పార్టీ మనుగడ సాధిస్తుందని అన్నారు. మహిళలు సైతం ముందుకు రావటం అభినందనీయ మన్నారు.ఇప్పటినుంచే పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్టం చేసి ప్రతిపక్షాలకు ధీటుగా ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేలాప ప్రయత్నాలు మొదలుపెట్టాలన్నారు. అనంతరం సునీల్ బన్సాలీని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామాయంపేటలో శాటిలైట్ బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

**రామాయంపేట,అక్టోబర్19(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో బైపాస్ రోడ్డు పక్కన ఎక్స్ ప్రెస్,శాటిలైట్ బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రంగౌడ్ మాట్లాడుతూ...మన రామాయంపేట పట్టణంలో ప్రజలకు త్వరితగతిన రవాణా సౌకర్యం అందించడానికి,ప్రయాణ సమయాన్ని తగ్గించడానికి శాటిలైట్ బస్టాండు నిర్మాణం అవసరమని తెలిపారు.ప్రజలకు సరైన ఆర్టీసీ బస్సు సౌకర్యాలు లేక బస్సుల రద్దీతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ట్రాఫిక్ తగ్గుదల వల్ల శాటిలైట్ బస్టాండు ఏర్పాటు వలన కలిగే ప్రయోజనాల గురించి ఆయన ఎమ్మెల్యే కు వివరించారు. ట్రాఫిక్ తగ్గుదల ప్రధాన బస్టాండులో వచ్చే బస్సుల రద్దీని తగ్గించడం ద్వారా ట్రాఫిక్ కష్టాలు తగ్గుతాయన్నారు.ప్రయాణ సౌలభ్యంతో ముఖ్యమైన నగర ప్రాంతాలకు శాటిలైట్ బస్టాండులు ఏర్పాటు చేసినట్లయితే అక్కడి ప్రజలకు సులభంగా బస్సులు లభిస్తాయన్నారు.ఆర్థిక ప్రయోజనాలు నూతన బస్టాండులు ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక వ్యాపార వృద్ధికి అవకాశాలు కలుగుతాయని తెలిపారు.సమయ ప్రాముఖ్యత ప్రయాణ సమయం తగ్గడంతో ప్రయాణికులకు సమయం కూడా ఆదా అవుతుందన్నారు. ప్రజల అభ్యర్థనలు ఆమోదించి రామాయంపేట పట్టణంలో శాటిలైట్ బస్టాండ్ నిర్మాణం కోసం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.అయన వెంట జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు యం.డి.జహీరుద్దీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి సిద్దరాములు,బొట్ల బాబు తదితరులు ఉన్నారు.



## మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత కృషి..

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**
**రూ.65 లక్షలతో అభివృద్ధి పనులు..**
**ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం,అక్టోబర్19(సూర్యరేఖ)** మున్సిపల్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేయనున్నట్లు,అందుకు కౌన్సిలర్లు,ప్రజలు సహకరించాలని ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మరి నిరంజన్ రెడ్డి కోరారు.శనివారం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని 1,13,14 వార్డులలో మున్సిపాలిటీ నిధులు రూ.65 లక్షలతో సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకొనున్నట్లు వివరించారు.ప్రతి కౌన్సిలర్ వార్డుల వారీగా అభివృద్ధి పనులు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధి తన లక్ష్యమని దశలవారీగా మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు తన శాయ శక్తుల కృషి చేస్తున్నానని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో విడతల వారీగా నిధులను కేటాయించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నల్లవోలు లావణ్య పాండురంగారెడ్డి,మర్రి అర్చన రామ్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ జడ్పిటిసి పొట్టి ఐలయ్య, కమిషనర్ బాలకృష్ణ,డిఈ కుమార్,ఆదిభట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌని బాలరాజ్ గౌడ్,బొంగ్లూర్ మాజీ సర్పంచ్ పల్లె గణేష్ గౌడ్,నాయకులు పయిళ్ల శ్రీనివాస్ రెడ్డి, కాలనీ పెద్దలు, స్థానిక ప్రజలు,వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీలో బుగ్గరాములుకు చోటు కల్పించాలని

**ఎమ్మెల్యే వినతి..**



**ఇబ్రహీంపట్నం,అక్టోబర్19(సూర్యరేఖ)** ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీలో చోటు కల్పించాలని మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు నాయకులతో కలిసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.సందర్భంగా వారు మార్కెట్ కమిటీలో చోటు కల్పించాలనీ విన్నపించుకున్నారు.ఎన్నో సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీలో కొనసాగుతున్నారు.ఇప్పటికైనా పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే తనను గుర్తించి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీలు చోటు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ మాజీ సర్పంచ్ సుంకరి పండరినాథ్ గౌడ్,పార్టీ నాయకులు మారగోని సత్యనారాయణ గౌడ్,వెదిరె వెంకట రమణారెడ్డి, మాధగోని జంగయ్యగౌడ్,లొంగరి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు..



**రామాయంపేట,అక్టోబర్19 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట 44 జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు చెట్టును ఢీకొని పడిపోయిన కారులో భారీగా గంజాయి లభ్యం అయిందని రామాయంపేట పోలీసులు తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం శనివారం తెల్లవారుజామున హైదరాబాద్ నుండి నిజామాబాద్ వైపు వెళ్తున్న స్విఫ్ట్ డిజైర్ కార్ అతివేగంతో వచ్చి ఒక చెట్టును ఢీకొనడంతో కారు బోల్తా పడిపోయిందని అందులోని వ్యక్తులు పారిపోవడం జరిగిందన్నారు.రహదారి తనిఖీలకు వెళ్తున్న పోలీసులకు కనిపించిన కారును పరిశీలించగా 32 గంజాయి ప్యాకెట్లు ఉండడంతో వాటి బరువు 90 కిలోల వరకు ఉందని పోలీసులు తెలిపారు.దుండగులు పారిపోవడంతో వారి ఆచూకీ కోసం వెతకడం జరుగుతుందన్నారు.గంజాయిని కారును స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజ్ తెలిపారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్యకు శుభాకాంక్షలు తెలిపిన శ్యామ్ సుందర్‌రెడ్డి

**రాజేంద్రనగర్,అక్టోబర్ 19** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా డాక్టర్ అల్దాస్ జానయ్యకు ఎన్ ఎస్ యూ ఐ నాయకుడు పి.శ్యామ్ సుందర్‌రెడ్డి అన్నారు.నూతనంగా ఆయన బాధ్యతలు స్వీకరించడంతో పి.శ్యామ్ సుందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పి.శ్యామ్ సుందర్‌రెడ్డి మాట్లాడుతూ...నూతన ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య మార్గద ర్శనంలో తెలంగాణలో వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతు సమాజం ఎంతో లాభం పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ మేరకు రైతులకు విలువైన సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI Title -Code :TELTEL 12276 Cell No.9397303326,